నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | అక్టోబర్ 08. 2024 | www.navatelangana.com

శాశ్వత పరిష్కారం చూపిస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబ్ నగర్

కాలనీల్లో ఉన్న పలు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. సోమవారం మహబూబ్‌నగర్ పట్టణం లోని భగీరథకాలనీ వీధి నెంబర్ 2 లో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్‌తో కలిసి పర్యటించారు. కాలనీల్లో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో తిరిగి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగీరథ కాలనీ లేఅవుట్ గత 25 సంవత్సరాల క్రితం చేసిందన్నారు.కాలనీ చాలా పెరిగిందని, ఇక్కడ ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కూలిపోయిందన్నారు. వెంటనే డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, పట్టణం లో నుంచి డ్రైనేజీ నీరు ను మహబూబ్ నగర్ పట్టణం నుంచి బయటికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 5,6 నెలల్లో పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం చేస్తామని, ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ చైర్మన్‌కి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంత్, మోయిన్ అలి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఇఇయు.బస్వరాజు, ఎఇ వైష్ణవి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, భాజాపా పట్టణ అధ్యక్షులు పాండురంగ రెడ్డి కాలనీ పెద్దలు సుదర్శన్‌రెడ్డి,జగదీశ్వరచారి వెంకటేశ్వరరావు,వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం 50 వేల సహాయం

- సీనియర్ సిటిజన్ ఫోరం



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం వరద బాధితుల సహాయార్థం 50 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నిరాశ్రయులైన బాధి తుల సహాయార్థమై తమ ఫోరం సభ్యులతో 50 వేల రూపాయల విరాళాలు పోగు చేసి చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి అందజేశామని ఆయన తెలిపారు. తమ ఫోరం సభ్యులతో విరాళాలు సేకరించి జిల్లా కలెక్టర్ ద్వారా మా వంతు సహాయంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగభూషణం,అక్కినేని నారాయణరావు, రాజసింహుడు, సురేష్ బాబు,బాలయ్య,బాలకృష్ణ, మల్లికార్జున్ పాల్గొన్నారు.

అందుబాటులోకి ఆర్టీసీ కార్గో సేవలు

నవతెలంగాణ- నవాబుపేట



మండల ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆర్టీసీ కార్గో సేవలు సోమవారం నవాబుపేటలో అందుబాటులోకి వచ్చాయని టిజి ఆర్టీసీ కార్గో సేల్స్ ఆఫీసర్స్ రాజకుమార్, శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలోని సాయి ఎలక్ట్రానిక్స్ అండ్ మొబైల్స్ లో టిజి ఆర్టీసీ కార్గో సేల్స్ ఆఫీసర్స్ రాజకుమార్, శ్రీనివాస్ లు ఈ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల కార్గో ఏజెంట్ కోట్ల రాజు తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజలు టిజి ఆర్టీసీ కార్గో సేవలను 9440116169 మొబైల్ నెంబర్ కు ఫోన్ చేసి పొందాలని ఆయన తెలిపారు.

జీపీ కార్మికులకు దుస్తులందజేత

నవతెలంగాణ -మిడ్జిల్



దసరా పండుగను పురస్కరించుకొని మండలంలోని రాణిపేట గ్రామ పంచాయతీ కార్మికులకు పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ నలుగురి కార్మికులకు కొత్త దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గా పంచా యతీ కార్యదర్శి సుదర్శన్ మాటాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది పండుగ పూట ఇబ్బందులకు గురికా వద్దనే ఆలోచనతోనే సొంత డబ్బులతో కార్మికులకు కొత్త దుస్తులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఆపదలో వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆయన తెలిపారు.

రైతు రుణమాఫీ పై పది రోజుల స్పెషల్ డ్రైవ్

- వ్యవసాయ శాఖాధికారులకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశం

నవతెలంగాణ- జడ్చర్ల



అర్హత కలిగిన ప్రతి రైతుకూ రుణ మాఫీ చేయడానికి వీలుగా జడ్చర్ల నియోజకవర్గంలో పది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుధ్ రెడ్డి వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన వ్యవసాయాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీకి ఆటంకాలుగా మారిన ఫ్యామిలీ మ్యాపింగ్, ఆధార్ మిస్ మ్యాచింగ్ లతో పాటుగా రూ.2 లక్షలకు పైగా రుణాలు కలిగిన ప్రతి రైతును కలిసి వారి వివరాలు సేకరించాలని కోరారు. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 26,662 మంది రైతులకు రూ.207 కోట్ల రుణాలను ఇప్పటి వరకు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అయితే ఫ్యామిలీ మ్యాపింగ్, ఆధార్ కార్డుల్లో తప్పులు దొర్లడం లాంటి కారణాలతో అర్హత కలిగిన రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్న ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. రుణ మాఫీ కోసం వ్యవసాయాధికారులు చేయాల్సిన ఫ్యామిలీ మ్యాపింగ్ ప్రక్రియ మొత్తం 5 వేల కుటుంబాలకు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకూ 3 వేల కుటుంబాలకు మాత్రమే మ్యాపింగ్ చేయడం జరిగిందని, ఇంకా దాదాపు రెండు వేల కుటుంబాలకు మ్యాపింగ్ చేయాల్సి ఉందని అనిరుధ్ రెడ్డి చెప్పారు.అయితే ఫ్యామిలీ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న వారు తమ రుణాలు మాఫీ అవుతాయో లేదోనన్న సందేహంలో ఉన్నారని, అయితే ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని అనిరుధ్ తెలిపారు. రూ.2 లక్షలకు పైగా రుణాలు కలిగిన వారు అదనపు మొత్తాలను బ్యాంకులకు చెల్లిస్తే వాటిలో రూ.2 లక్షల దాకా రుణాన్ని ప్రభుత్వం మాఫీ చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. అందుకే రూ.2 లక్షలకు పైగా రుణాలు కలిగిన రైతులు రూ.2 లక్షలకు పైబడి ఉన్న అదనపు మొత్తాలను చెల్లిస్తే రూ.2 లక్షల రుణమాఫీని విడతల వారీగా చేయించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. 8వ తేదీ మంగళవారం నుంచి 10 రోజుల పాటు అన్ని గ్రామాల్లో దీనిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలోనూ చాటింపు వేయించి రైతులందరికీ సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో వ్యవసాయశాఖ ఏడీ ఆంజనేయులు, వివిధ మండలాలకు చెందిన మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఈ వాహనం ఎవరిది ?

- పది రోజుల నుంచి తహసీల్దార్ కార్యాలయం ముందు ఆగిన వాహనం



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు గత పది రోజుల నుండి తుఫాన్ వాహనంను వదిలిపెట్టి వెళ్లినట్టు తెలిసింది. ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అన్ని వాహ నాల తో పాటు ఈ వాహనము కూడా ఉంటుంది. ఆఫీసు మూసే టైం కు అన్ని వాహనాలు వెళ్లిపోవడంతో ఈ వాహనం వెళ్లకపోవడంతో పలువురు చర్చించు కుంటున్నారు.తహసీల్దార్ సిబ్బందిని విచారించగా ఏమీ తెలియదని సమాచారం.

రెండు నెలల జీతాలు చెల్లించాలి

నవతెలంగాణ- మహబూబ్ నగర్



కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బ్రాంచ్ అధ్యక్షుడు గోపాల్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా జనరల్ ఆస్పత్రి సూపర్‌డెండ్ సంపత్ కుమార్ సింగ్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్ మాట్లా డుతూ దసరా పండుగకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పస్తులు ఉండకుండా వారికి రావాల్సిన రెండు నెలల పెండింగ్ వేతనాలు కాలయాపన లేకుండా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమౌతామని తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బంది పాండు,ఖాదర్‌భూపతిరాజు,మురళి నాగరాజు, కొండమ్మ సురేఖ,అన్నపూర,రత్నమ్మ,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వరికి బోనస్ వట్టి బోగస్

- 14 శాతానికి పైగా తేమ ఉంటే బోనస్ లేనట్లే
- తాలు పేరుతో ఏడు కేజీల తొలగింపు
- ఉమ్మడి లక్షల ఎకరాలు సాగు
- నేటికి ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- పొడుపు ఆరు వెడల్పు రెండు మిమీలకు మించితే కొనుగోలు నిరాకరణ
- ఆందోళనలో అన్నదాతలు



నవతెంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వరిలో అధికంగా సాగు చేసే రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఇచ్చిన మాట వెనక్కి తీసుకోలేదు కాని బోనస్ అమలులో అనేక కొర్రీలు పెడుతోంది. తెలంగాణ ప్రభుత్వం వరికి క్వింటాలుకు రూ. 2320 మద్దతు ధర ఇస్తామంటున్నారు. అయితే తేమ 14 శాతానికి మించకుండా ఉండరాదని అధికారులు చెబుతున్నారు. తాలు పేరుతో క్వింటాలు 7 కేజీలు తీసేస్తున్నారు. ఏడు కేజీల తాలు తేమ పేరుతో 560 రూపాయలు తగ్గిస్తున్నారు. ప్రభుత్వం క్వింటాలు బోనస్ పేరుతో రూ. 500లు ఇచ్చినా... ఇంకా రైతులు రూ. 60లు నష్టపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో 4.60 లక్షల ఎకరాల సన్నరకం సన్నాలు సాగు చేశారు..అధిక శాతం చౌట ఇసుక నేలల్లో వరి పంట సాగు చేయడం వల్ల సన్నాల సైజ్ పెరిగే అవకాశం ఉంది.సైజ్ పెరిగిందన్న కారణం చూపి మద్దతు ధరతో పాటు బోనస్ ఎగ్గోటేందుకు ప్రయత్నం జరుగుతుందన్న విమర్శలు వస్తున్నాయి.ముఖ్యంగా వరి గింజ పొడువు 6 మిమీ వెడల్పు 2 మిమీ ఉంటేనే బోనస్ వస్తుందని అధికారులు చెప్పడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన వడ్లు తేవాలన్న నిబందనలు పెట్టి రైతులను మిల్లుల దగ్గర కల్లాల దగ్గర రోజుల తరబడి నిరీక్షన చేయించే అవకాశాలు ఉన్నాయి. నాణ్యమైన వడ్లను గుర్తించే వ్యవస్థ మన దగ్గర అందుబాటులో లేదు. దీంతో తేమ తాలు లేకున్నా...వడ్ల కొనుగోలుకు నిరాకరించే అవకాశాలున్నాయి. ఒక వేళ మిల్లుల దగ్గరకు తీసుకెళ్లినా.. తిరిగి ఆరబోయాలని తాలు అధికంగా ఉంది తిరగబోయాలని చెబుతున్నారు.దీంతో రోజుల తరబడి రైతులు నిరీక్షణ చేయాల్సి వస్తోంది. మరో పాతిక రోజుల్లో వరి దాన్యం మార్కెట్‌లోకి వస్తున్న సమయంలో వరి దాన్యం కొనుగోలుపై నిర్ణయాలు చేయకపోవడం పట్ల రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా ప్రభుత్వ మార్కెట్‌లో గాకుండా ప్రయివేటులో అమ్మినా.. బోనస్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలో అధికారికంగా 40 రకాల సన్నాలు ఉన్నాయి. వీటికి తేమ, తాలు, సైజ్ పేరుతో బోనస్ ఇవ్వకపోవడం, ధర తగ్గించినా రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేసి రైతులకు బరోసా కల్పించాలని కోరుతున్నారు.

తెలంగాణలో అధికారంలోకి రాకముందే వరికి బోనస్ ఇస్తామని ఎన్నికల్లో గెలిచిన తర్వాత సన్నాలకే రూ. 500 బోనస్ అన్నారు.ఇప్పుడు సన్నాలు నిర్ణయించిన పొడువు, వెడల్పు ఉంటేనే బోనస్ వర్తిస్తుందని తేల్చి చెప్పారు.ఇంకా తేమ ఉన్నా తాలు అధికంగా ఉంటే రైతులకు బోనస్ రాదని అధికారులు చెబుతున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ప్రభుత్వం చెబుతున్న నిబందనలతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఖరీఫ్‌లో ఉమ్మడి జిల్లాలో 100 శాతం సాగయ్యేది సన్నాలే. ఇక్కడ అధికంగా చౌట భూములు ఉన్నందున సన్నాల సైజ్ పెరిగే అవకాశం ఉంది. నిబంధనలు లేకుండా ఇచ్చిన హామీ మేరకు ప్రతిగింజకు బోనస్ ఇవ్వాల్సిందేనని రైతులు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది.

రైతులు అపోహలకు గురికావద్దు. ముఖ్యంగా నాణ్యమైన వరి దాన్యాన్ని తెచ్చి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలి. ఖరీఫ్‌లో 80 నుండి 90 శాతం సన్నాలనే సాగు చేస్తారు. రబీలో అయితే హంస సాగు చేస్తారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రతి రైతుకు న్యాయం జరుగుతోంది.

రమేష్ ఏడీఏ నాగర్‌కర్నూల్ మండలం

పూటకు తిండి లేని వారికోసం ఉద్యమించాలి

- మహబూబ్ నగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ రాములు



నవతెంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించాలని, పూటకు తిండి లేని వారికోసం ఉద్యమించాలని మహబూబ్ నగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ రాములు అన్నారు. సీపీఐ(ఎం) హన్వాడ మండల మహాసభ ప్రెస్ క్లబ్ లో తిరుమలగిరి రాములు అధ్యక్షతన జరిగింది. మహాసభ కంటే ముందు పార్టీ జెండాను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు ఎగురవేశారు. ముందుగా సీతారాం ఏచూరి, లక్ష్మీదేవమ్మల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మండల మహాసభను ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ,రాష్ట్ర నాయకులు కే గోపాల్ మాట్లాడుతూ భారతదేశంలో నేటికీ పూటకు తిండి లేని వాళ్ళు, జాగ లేని వాళ్ళు, కోట్లాది మంది ఉన్నారన్నారు.కానీ కేంద్రంలోని బీజేపీ దళితులు గిరిజనులు, పేదల, సమస్యలు పట్టించు కోకుండా, దేశంలో 10 మంది బడా పెట్టు బడిదారులకు కోట్ల సంపద సమకూరుస్తుందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతుందన్నారు భారత రాజ్యాంగంలో సంవత్స రాల్లోపు అందరు అక్షరాసులుగా చేయాలని, రాసుకున్నామన్నారు.. కానీ నేడు విద్యా వైద్యం, చదువుకొనగలిగిన వారికే అవకాశాలు ఉన్నాయి. పేదవారికి విద్య అందడం లేదు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజాసంఘాలు ఏర్పాటు చేసి ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ప్రధా నంగా భూ సమస్య, కూలి రేట్లు,కార్మికుల సమ స్యలు, విద్యార్థులు యువకుల సమస్యలపై ఉద్య మాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం సీపీ ఐ(ఎం)మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల కార్యదర్శి లక్ష్మయ్య ఎన్నుకున్నారు. కార్య క్రమంలో, మండల కమిటీ సభ్యులు, ఎంరాములు, ఏకమయ్యా,రమణయ్య, టంకరరాములు, శేఖర్, చిన్నయ్య ,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు అపాలి

- మహబూబ్ నగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, పాలస్తీనా పై, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను, ఖండిస్తూ పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు హన్వాడ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేశారు.ఈ నిరసన కార్యక్రమం మండల కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది..ఈ కార్యక్రమం ఉద్దేశించి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, రాష్ట్ర నాయకులు కే గోపాల్ మాట్లాడుతూ 2023 అక్టోబర్ 7న పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించిందని నేటికి సంవత్సరం అవుతుందన్నారు. ఈ దాడిలో 42వేల మంది మరణిం చారని తెలిపారు. ఇందులో ప్రధానంగా చిన్నపిల్లలు మహిళలు ఉన్నారన్నారు. ఆస్తినష్టం, ప్రాణం నష్టం, జరిగిందన్నారు. అమెరికా సామ్రాజ్యవాద కుటుంబాల వల్లే ఇదంతా జరుగుతుందని అన్నారు. యుద్ధాల వల్ల నేడు దేశంలో ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. మరోవైపు ఉక్రెయిన్ పై రష్యా యుద్ధం జరుగుతుందన్నారు. దేశాల మధ్య ఉండే సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సీపీఐ(ఎం) కోరుకుం టుందన్నారు. కార్యక్రమంలో టంకర రాములు,సత్యమ్మ రవి, పాండు ,జయమ్మ, వెంకట్ రాములు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

దసరా లోపే జీతాలు చెల్లించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు దసరా లోపు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాకు భారీ సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు హాజరైనారు. ఆయన మాట్లాడుతూ దసరా దీపావళి పండుగల ఉన్న గ్రామపంచాయతీ కార్మికులకు , 2,3 నెలల నుండి జీతాలు బకాయిలు ఉన్నాయని, పండుగకు కూడా జీతాలు రాకపోతే వారు ఎలా పండగలు చేసుకోవాలని వారు ప్రశ్నించారు., ఇచ్చే జీతాలే తక్కువని పైగా నెలల తరబడి జీతాలు బకాయి ఉండడంతో కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణము దసరా లోపల జీతాలు చెల్లించాలని , మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, బట్టలు సబ్బులు నూనెలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రతకు పచ్చదనానికి నిలయంగా నిలుపుతున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు రాకపోవడం దారుణమని ,మా కష్టాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు .అలాగే కార్మికుల పై పని భారం తగ్గించాలని వేధింపులు ఆపాలని ప్రమాదాల్లో చనిపోయిన కార్మికులకు వారి కుటుంబాల్లో ఉద్యోగం ఇచ్చి, 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ నోరులేని గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు సక్రమంగా రాకపోవడం, బట్టలు సబ్బులు, నూనెలు పనిముట్లు కూడా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు దసరా లోపు చెల్లించాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోయి విజయేంద్ర కు వినతిపత్రం సమర్పించగా ఆమె అక్కడే ఉన్నా డీపీఓ ను పిలిచి జీతాలు పండగలోపు ఇవ్వాలని, బట్టలు సబ్బులు, నూనెలు పనిముట్లకు కూడా బడ్జెట్ కేటాయించాలని డీపీఓ పార్థసారథిని ఆదేశించిందన్నారు..కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, వెంకటేష్ గౌడ్, హనుమంతు, ఆంజనేయులు, వెంకటయ్య చంద్రయ్య ,లక్ష్మమ్మ వెంకటమ్మ, వెంకటేశ్వర్లు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కారిస్తాం



నవాబ్‌పేటలో..

నవతెలంగాణ- నవాబ్ పేట..

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కారిస్తానని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ అధ్యక్షతన కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాలుగు ఫిర్యాదులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసులు,ఎంపీఓ బద్రునాయక్,సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ,ఏపీఎం జీవరత్నం,ఏపీఓజ్యోతి,ఆయాశాఖలఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.

బాలానగం : సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. కొన్ని భూ సమస్య, రుణమాఫీ అసలు వచ్చినట్లు తెలిసింది.

మిడ్జిల్ : మండల స్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశాలు జారీ చేస్తుంటే మండల అధికారులు 11 గంటలు దాటిన మండల శాఖ అధికారులు రాకపోవడంతో ప్రజావాణికి వచ్చిన ప్రజలు అధికారుల తీరిపై మండిపడుతున్నారు. 11 గంటలకు ఎంపీడీవో ఉప తాహసీల్దార్ ఎంపీ ఓ ఏపీఎం హాజరు కాగా, మిగతా శాఖల అధికారులు ప్రజావాణికి హాజరు కాలేదు. మిడ్జిల్ మండల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాలు కూడా పట్టించుకోకపోవడం ఏమిటని మండల ప్రజలు అధికారుల తీరిపై మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మండల శాఖ అధికారులు ప్రజావాణికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సోమవారం ప్రజావాణి కి ఎనిమిది దరఖాస్తులు వచ్చినాయని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. వెలుగొముల గ్రామం చెందిన మహిళ భూమిని కౌలు కిస్తే కౌలు దారే అధికారాన్ని అడ్డం పెట్టుకొని పట్టా చేసుకున్నారని ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈఈ,ఏపీఓజగదీష్,ఏపిఎం రాందాస్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవ తెలంగాణ మిడ్జిల్



మండలంలోని మున్నా నూర్ గ్రామ శివారులోని దుందిబి వాగు నుండి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. సోమవారం తెల్లవారు జామున అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడకి చేరుకొని ట్రాక్టరును పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వేములలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ మిడ్జిల్



మండలంలోని వేముల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం హాస్యం హాండ్ఆఫ్‌హోప్ వారి సహకారంతో పాస్టర్ డీ సువార్త రాజు, బ్రదర్ ఏడి ఎబినేజర్ హోప్ జై రాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ మాది సర్పంచ్ జంగయ్య పాల్గొని మాట్లాడారు.స్వఛరేద సంస్థ ద్వారా పేద ప్రజల కోసం ఉచితంగా ఇన్ని పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. స్వఛరేద సేవ నాయకులను, పాస్టర్లను అభినందించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు యశోదపాండు, గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి కృష్ణయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రహారం పొట్లపల్లి మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ -బాలానగర్



రాజాపూర్ మండలం అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆర్. అంజిరెడ్డి (70) సోమ వారంమృతి చెందినట్లు తెలి సింది.1995 సంవత్సరంలో గ్రామ సర్పం చిగా కొనసాగిన ఆయన కొది రోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమ వారం మృతి చెందినట్లు తెలిసింది. మగళవారం ఉదయం 10:30 గంటలకు అగ్రహారం పొట్లపల్లి గ్రామంలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని బంధువులు, బంధుమిత్రులు హాజరై ఆయన ఆత్మకు శాంతి చేకూర్చగలరని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ధన్వంతరి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ మహబూబ్ నగర్



ధన్వంతరి జయంతి ఉత్సవాలనురాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. వేల సంవత్సరాల క్రితమే భారత దేశంలోని నాయి బ్రాహ్మణులు ఆయుర్వేద ఔషధములను కనుగొని వైద్యం కనుక్కున్నట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవి, జిల్లా నాయకులు రాములు, నర్సింహులు, సనాతన బాలస్వామి, భస్వరాజ్, రాఘవేంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటితో జాతీయ రహదారి

- ఇబ్బందులతో కాలనీవాసులు
- ప్రయాణికులు ఇబ్బందులు
- పట్టించుకొని పాలకులు



బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో మురుగు నీటి కాలువ మునిగిపోవటంతో ఇల్ పార్క్ హోటల్ మీరు రోడ్డు పైకి రావడంతో జాతీయ రహదారి సర్వీస్ రోడ్ లో ఉన్న చిరువ్యాపారస్తులు ప్రయాణికులు మురుగునీడితో అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తెలిపారు. ఏరులై పారుతున్న మురుగునీరు ఇటీవల గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా తూతూ మంత్రముగా శుభ్రం చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు కాగానే హిల్ పార్క్ హోటల్ నీరు రావడంతో రోడ్డుపైకి మురుగునీరు రావడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి



నవతెలంగాణ-వీపనగండ్ల

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఎస్ఈ వెంకట రమణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉమ్మడి మండలాల గ్రామ పంచాయతీల వాటర్‌మెన్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో పైప్‌లైన్ లీకేజీలు, చేతిపంపులు, బోరు మోటార్ల మరమ్మతులు ఉంటే గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తేవాలన్నారు. తరచూ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అం దించాలని వాటర్‌మెన్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మెఘారెడ్డి, డీఈ, ఏఈలు ఉదయ్‌కుమార్, రవితేజరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, చిన్నంబావి ఎంపీడీవో రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని డాపోడీల్స్ పాఠశాలలో సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి ప్రత్యేక పూజలు చేసి ఆటా పాటలతో అలరించారు. ఈ వేడు కలకు ఎస్సై రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుగుణభాయ్, కమల, మహేశ్వరి, ఎల్లమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలతో బీపీ, షుగర్ టెస్టులు సరికాదు

- ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి
- కలెక్టరేట్ ఎదుట ఆశాకార్యకర్తల ధర్నా

నవతెలంగాణ-వనపర్తి

ఎక్కడా లేనివిధంగా కేవలం వనపర్తి జిల్లాలోనే ఆశా కార్యకర్తలతో బీపీ షుగర్ టెస్టులు చేయించడం సరికాదని ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని మర్రికుంట పాలకేంద్రం నుంచి ఆశా కార్యకర్తలు భారీ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బీపీ, షుగర్ టెస్టులు చేయడం ఆశా వర్కర్ల పనికాదన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు శిక్షణ పొందిన వారు మాత్రమే బీపీ, షుగర్ టెస్టులు చేయగలరన్నారు. అలాంటిది ఆశాలతో చేయించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి టెస్టులు చేయించడం లేదన్నారు. ప్రత్యేకంగా వనపర్తిలో ఆశాలతో ఎందుకు చేయిస్తున్నారని ప్రశ్నించారు. ఆశా వర్కర్లు చేయాల్సిన పనులను



ధర్నాలో మాట్లాడుతున్న పి.జయలక్ష్మి, పాల్గొన్న ఆశా కార్యకర్తలు



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు

పక్కనపెట్టి ఇలాంటి పనులు చేయించడం పనిభారం పెంచి వేధింపులకు గురి చేయడమేన్నారు. అదనపు పనులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని పని భారాన్ని తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న సెప్టెంబర్ నెల పారితోషకం, టీపీ డబ్బులు ఇవ్వాలన్నారు. 2023-24 లెప్రసి సర్వే డబ్బులు, 2024 పల్స్ పోలియో డబ్బులు ఇవ్వాలని, ఎంసీహెచ్‌లో ఆశాలకు రెస్ట్ రూమ్ కేటాయించాలన్నారు. స్పూటమ్ డబ్బాలను ఆశా వర్కర్లతో మోయించరాదని, ఫిక్స్ వేతనంరూ.18వేలే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పండగ, ఇతర సెలవులు ఇవ్వాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఆదర్శ్ సురభికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు బుచ్చమ్మ, సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి భాగ్య, యూనియన్ జిల్లా నాయకులు ఇందిరా, సత్యమ్మ, గోవిందమ్మ, జ్యోతి, శ్యామల, సుజాత, మంజుల, లక్ష్మీదేవి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ- పాన్‌గల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ డిమాండ్ చేశారు. పాన్‌గల్ మండలం రేమద్దుల గ్రామంలో సోమవారం సీపీఎం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. జి.వెంకట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జబ్బార్‌తో పాటు సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్, మండల కార్యదర్శి ఎం.బాల్య నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యాయన్నారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో ప్రజలకు రక్షణ లేదని, ప్రజా సమస్యలను గాలికొదిలేశాయన్నారు. మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని పది నెలలు గడిచిన నేటికీ అమలు చేయలేదన్నారు. ముఖ్యంగా ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పింఛన్, మూడు ఎకరాల భూమి, రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు. నవంబర్ 9,10 తేదీల్లో వీపన్‌గండ్ల మండల కేంద్రంలో సీపీఎం వనపర్తి జిల్లా మూడో మహాసభలు నిర్వహించనున్నట్లు జబ్బార్ తెలిపారు. ఈ మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని అంశాలపై చర్చించి వాటి పరిష్కారం కోసం దశల వారిగా పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఎం.వెంకటయ్య, ఆంజనేయులు, భగత్, జమ్ములయ్య, ఆంజనేయులు, ఎండి.ఖాజా, భాస్కర్, మల్లేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వామపక్షాల నిరసన

నవతెలంగాణ- వనపర్తి

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిచేసి అక్టోబరు 7వ తేదీ నాటికి ఏడాది అవుతున్న సందర్భంగా ఇజ్రాయిల్ ఊచకోతకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు వామపక్షాల పార్టీల (సీపీఎం, సీపీఐ) ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నీటి సహాయకులు మెళకువలు కలిగి ఉండాలి



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అబ్రహాంలింకన్

నవతెలంగాణ -మదనాపురం

గ్రామీణ ప్రాంతాలోని నీటి సహాయకులు మెళకువలు కలిగి ఉండాలని తహసీల్దార్ అబ్రహాం లింకన్, డీఈఈ జైపాల్‌రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని 17 గ్రామాల వాటర్ మ్యాన్‌లకు సోమవారం మిషన్ భగీరథ నీటి సరఫరాపై అవగాహన కల్పించారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం మొదటి రోజు పైప్ లైన్ జాయింటింగ్, రెండోవ రోజు హ్యాండ్ పంప్, పంప్ సెట్ల నిర్వహణ, మూడవ రోజు వాటర్ టెస్టింగ్, నాలుగవ రోజు మోటార్ల రిపేర్లపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అందరూ శిక్షణలో పాల్గొని మెళకువలు నేర్చుకొని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసన్న కుమారి, ఏఈఈ శివానంద్, ల్యాబ్ టెక్నీషియన్లు,ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ షేక్ చాంద్‌పాషాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసి భవనాలు నిర్మించారని, పట్టణంలో 10 శాతం భూమి కబ్జా చేసు కున్నారని, చెరువుకట్ట పక్కన ప్రభుత్వం భూమిని కాపాడాలని, రామన్ పాడు కుపోయే రోడ్డు పక్కల 15 సంవత్సరాల కిందట పేదలకు పట్టా సర్టిఫికెట్ ఇచ్చి స్థలం చూపలేదన్నారు., ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు కట్టించి పేద ప్రజ లను ఆదుకోవాలనికోరారు. పిన్నంచర్ల ,రేచింతల గ్రామాల్లో స్మశాన వాటికకు స్థలం చూపించాలని కోరారు. మూలమల్ల గ్రామానికి పోయే రోడ్డులో గుం తలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే బీటీ రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాబర్ట్, శ్రీహరి, నరసింహ శెట్టి, బాలరాజ్ బాలకృష్ణ, ఆంజనేయులు లింగన్న కటిక నారాయణ, ఖాజాపీర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్

అమరచింత పట్టణంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మంజూరు చేసిన నిధులతో పట్టణంలోని మూలమల్ల వెళ్లే రోడ్డు నుండి జమ్ములమ్మ గుడి వరకు సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, ఆత్మకూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్‌ఏ.రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, కౌన్సిలర్ లెనిన్ పాల్గొన్నారు.

దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేష్‌తో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదుల ను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజావాణి ఫిర్యాదులతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం ఫిర్యాదులు, జిల్లా మంత్రి ప్రజావాణి ఫిర్యాదులు వస్తున్నాయని వాటన్నింటినీ సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ఫిర్యాదులు అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణికి మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు దరించి రావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కుటుంబ సర్వే బృంద సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

పైలెట్ ప్రాజెక్టుగా తీసున్న తెలంగాణ కుటుంబ సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో జాగ్రతగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో కుటుంబ సర్వే బృంద సభ్యులతో సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా వనపర్తి మున్సిపాలిటీలోని 10వ వార్డు, మండలములోని అంజనగిరి గ్రామాల సర్వే పూర్తి అయినట్లు తెలిపారు. అంజనగిరిలో 223 కుటుంబాలు, మున్సిపాలిటీలోని 10వ వార్డులో 771 కుటుంబాలు సర్వే పూర్తి అయినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. స్పందించిన కలెక్టర్ సేకరించిన వివరాలు ఆన్‌లైన్‌లో జాగ్రతగా నమోదు చేయాలని, ఫోటోలు ఎవరికి వారివి జాగ్రత్తగా నమోదు చెయ్యాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలు నమోదు చేశాక ర్యాండంగా చెక్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- 15 మంది అరెస్ట్, రూ.6.35 లక్షల నగదు, 4 కార్లు, 4 బైక్‌లు, 15 మొబైల్స్ స్వాధీనం

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండలం రంగాపూర్ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సోమవారం పోలీసులు దాడులు నిర్వహించి 15 మందిని అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం జోగుళాంబ గద్వాల జిల్లా సరిహద్దులోని కృష్ణానది అవతలి వైపు పెబ్బేరు మండలం రంగాపూర్ శివారులో ఓ గోదాంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ సీఐ నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇటిక్యాల ఎస్సై వెంకటేష్, ఎస్బీ సిబ్బంది, వనపర్తి పోలీసులు సంయుక్తంగా పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 15 మందిని అరెస్టు చేసి రూ.6,35,600 నగదు, 4 కార్లు, 4 బైక్‌లు, 15 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.



పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేస్తున్న పోలీసులు

రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

నవతెలంగాణ-పెబ్బేరు

దేవి శరన్నవరాత్రోత్సవాలు పెబ్బేరు పట్టణంలో వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉత్సవాల నాల్గవ రోజు పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువు దీరిన దుర్గాదేవి రాజరాజేశ్వరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకుడు కిట్టుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.



పెబ్బేరులో రాజరాజేశ్వరిదేవి అలంకరణలో అమ్మవారు

ఆత్మకూరులో పార్వతీదేవిగా..

ఆత్మకూరు: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో నెలకొల్పిన దుర్గాదేవి సోమవారం పార్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహబూబ్‌నగర్ జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు బాలేశ్వర్, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి కల్వ ఈశ్వరయ్య, మహిళా సంఘ సభ్యులు కౌకుంట్ల షర్మిల, ఓరుగంటి వీణ, కల్వ శ్రీదేవి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు శ్రీధర్, సురంపల్లి భరత్, కొండ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

ఆత్మకూరు పట్టణంలో పదో వార్డులో గల కోట్ల బాలాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద సోమవారం ఆరో వారుకు చెందిన రమేష్ యాదవ్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తు లకు అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో నవీన్, బబ్లు, బన్నీ గంగాధర్, అనిల్, వెంకటేష్, సాయిరాం, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో అమ్మవారిని దర్శించుకుంటున్న జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ



పదోవార్డులో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

వైభవంగా మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ

నవతెలంగాణ -మదనాపురం

మండలంలోని అజ్జకోలు గ్రామం ఎర్రగట్టు వద్ద మైసమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపుగా ఎర్రగట్టు వద్దకు తీసుకెళ్లి ఆలయంలో ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాకిట సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, కుర్వ నరసింహులు, రాములు గౌడ్, జయచందర్, బ్రహ్మయ్య గ్రామయువకులు తదితరులు పాల్గొన్నారు.



ఈత కోసం వెళ్లి బాలుడి మృతి



వాగులో నుంచి బాలుడి మృతదేహాన్ని తీస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-మదనాపురం

వాగులో ఈత కోసం వెళ్లి ఓబాలుడు మృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని నెల్విడి గ్రామంలో చోటు చేసుకున్నది. గ్రామస్తుల వివరాల మేరకు హైదరాబాద్‌లో ఉంటున్న కొత్తకోట మండలం రాణిపేట గ్రామానికి చెందిన జానకమ్మ సత్యన్న యాదవ్ కుమారుడు తరుణ్(12) దసరా సెలవుల సందర్భంగా అమ్మమ్మగారి ఊరైన నెల్విడి గ్రామానికి వచ్చాడు. సోమవారం తరుణ్ తోటి స్నేహితులతో గ్రామ శివారులోని రామలింగేశ్వర దేవాలయం దగ్గర ఉన్న ఊక చెట్టు వాగులో ఈతకోసం వెళ్లగా ప్రమాదవశాత్తు వాగులో ఉన్న గుంతలో పడిపోయాడు. దీంతో తోటి పిల్లలు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి బాలుడి బైటకు తీశారు. కాగా తరుణ్ అప్పటికే మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. బాలుడి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటడంతో గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన అమరచింత మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై సురేష్ వివరాల ప్రకారం నాగల్ కడుమూరు గ్రామానికి చెందిన తెలుగు శారద (40) ఆదివారం రాత్రి పామిరెడ్డిపల్లి నుండి కొంకనువానిపల్లె వెళ్లే దారిలో వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు గాయమై పడిపోయింది. అటుగా వెళ్తున్న వాహనదారులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతురాలి భర్త చనిపోగా ఆమెకు మతిస్థిమితం లేదని, 11 రోజుల నుండి ఆమె కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు. మృతిరాలి కుటుంబ సభ్యుడు తెలుగు వెంకటన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | అక్టోబర్ 08, 2024 | www.navatelangana.com

అర్జీదారుల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నవ తెలంగాణ కందనూలు



అర్జీదారుల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మంది రంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.నేటి ప్రజావాణిలో వివిధ రకాల సమస్యల పరిష్కారానికి 110 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ లు యూసుఫ్ అలీ, మునిరుద్దీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు

భూ సమస్యలపై కలెక్టర్ కు వినతి

వెల్దండ : మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై సోమవారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

పోలీస్ ప్రజావాణిలో 9 ఫిర్యాదులు

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి, జిల్లాలోని పలు ప్రాంతాల నుండి తొమ్మిది మంది ఫిర్యాదులు వచ్చారు. సమస్యల న్యాయం కోసం-03, భూమి పంచాయతీలు-05, భార్యాభర్తల మధ్య తగువుకు సంబంధించి-01. ఫిర్యాదారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఫిర్యాదారుల సమస్యలను త్వరగా విచారించి పరిష్కరించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.

దుర్గామాత అభివృద్ధి కమిటీ సభ్యులకు మంత్రి జూపల్లి రూ. లక్ష విరాళం



కొల్లాపూర్ రూరల్ :కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో శమీ వృక్షం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి అభివృద్ధి కమిటీ కి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లక్ష రూపాయలను విరాళాన్ని అందించారు. ఈ విరాళాన్ని 13వ వార్డు కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ యాదవ్ అమ్మవారి అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మేకల శిరీష కిరణ్ యాదవ్, అభి వృద్ధి కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

నేర రహిత సమాజం కోసం సీసీ కెమెరాలు

పెద్దకొత్తపల్లి : నేర రహిత సమాజం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సతీష్ కుమార్అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని సాతాపూర్ గ్రామంలో గత నెల రోజుల క్రితం సీసీ కెమెరాల స్థలాల పరిశీలించారు.కార్యక్రమంలో సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివరాజేశ్వరరావు, మాజీ ఎంపిటిసి నారాయణ రావు, మాజీ సర్పంచ్ కుందేళ్ళ పద్మ పరశురాముడు.,మండల సీనియర్ నాయకులు గోపాల్ రావ్, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, స్వామి గౌడ్. నగేష్ .కొత్తపేట అర్జున్. ఎండిసలీమ్ .ఎం రాజు.డి రవి. ఎస్ రాజు. కే హన్మంతు. ఎండి ఖాసిం.కే మహేష్.కే సుధాకర్ వెంకటస్వామి.వార్డ్ నెంబర్ చిన్నామంతయ్యరాముడు.వెంకటస్వామి. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించకుంటేచర్యలు తప్పవు: ఎస్సై

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని పాటించని వాహనదారులను చట్టారీత్యా చర్యలు తప్పవని పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ కుమార్ అన్నారు. వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లు కూడా ఉండాలన్నారు. పొల్యూషన్ తదితర నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. అదేవిధంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాల నడపరాదని, చిన్నపిల్లలకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వరాదన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ కుటుంబానికే కాక ఇతర కుటుంబాలకు కూడా హాని జరిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.

విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయాలి

- నాగర్ కర్నూల్ జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు వి. రాజశేఖర్

నవతెలంగాణ కందనూలు

వికలాంగులకు భాగంలో వికలాంగుల సమస్యలపై 2016 చట్టం జీవో ప్రకారంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి డి డబ్ల్యూ ఓ జిల్లా అధికారి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ మీటింగ్ ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు వి. రాజశేఖర్అన్నారు. జిల్లా అధికారులు వికలాంగుల కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు విజిలెన్స్ మానిటరింగ్ మీటింగ్ ఏర్పాటు జరిగేది కానీ 14 నెలలు అవుతున్న విజిలెన్స్ మానిటరింగ్ మీటింగ్ జరగడం లేదన్నారు.వికలాంగుల సమస్యలను పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు

ఆస్పత్రి కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించాలి :ఏఐటీయూసీ

నవ తెలంగాణ కందనూలు

పెండింగ్ జీతాలకై విధులు బహిష్కరించి సమ్మెకు దిగిన ఆసుపత్రి కార్మికులు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నెలవైన బతుకమ్మ ఉత్సవాలు, మరణించిన ఇంటి పెద్దల యాది చేసుకొని జరిపే విజయదశమి దసరా పండుగకు కూడా నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే కార్మికులు పండుగను జరుపుకోకపోవడమే కాకుండా పండుగ పూట పస్తులు ఉండే దుస్థితి నెలకొంటుందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ఆరోపించారు. సోమవారం నాలుగు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. జీవో నం 60 ప్రకారం కొత్త వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు జ్యోతి అలివేలు, గౌరమ్మ, మణెమ్మ ,అజ్మీరా బురాన్ ,నాగమణి, వెంకటమ్మ సుల్తానా మన్నెమ్మ నిరంజన్ , యాదగిరి జమీర్ ,రాజు, అలీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దుర్గ మాతకు పూజలు

నవ తెలంగాణ -వంగూరు



వంగూరు మండల కేంద్రంతో పాటు రంగాపూర్ పోల్కంపల్లి గ్రామాలలో ప్రతిష్టాపించిన దుర్గాదేవి శరణ్య నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా సోమవారం లలితా దేవి అవతారంతో ఉన్న దుర్గాదేవి కి లలితా దేవి అవతారం తో పాటు వివిధ అలంకరణలతో ముస్తాబు చేసి పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గాదేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ మహేష్ సుమన్ రాఘవేందర్ మధు మహేష్ వెంకటేశు శివ అజయ్ సత్తి నవీను ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : ఆశ్వీజ మాస శరణ్ నవరాత్రుల సందర్భంగా బిజినెపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వాంటెడ్ హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఐదవ రోజు మహా చండీ దేవికి పూజలు చేశారు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో యువత సభ్యులు జయకృష? జగదీష్ వివేక్ శివ పర్శ యాది కాజా సంపత్ బాల సిద్దు కిట్టు రాఘవేందర్ చంటి అఖిల్ బన్నీ భక్తులుమహిళలు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూల్. జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సోమవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు హరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

మత్స్యకారుల అభ్యున్నతికి ఆహర్నిషలు కృషి చేస్తాం : ఎమ్మెల్సీ

నవతెలంగాణ బిజినేపల్లి

బిజినేపల్లి: చేపల వేటనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేస్తామని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని పెంటోని చెరువులో సోమవారం ప్రభుత్వం పంపిణీ చేసిన లక్ష యాభై వేల చేప పిల్లలను వదిలి మాట్లాడారు. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం చేపట్టిన సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి మత్స్యకారుడికి అందేలా కృషిచేస్తామన్నారు. గ్రామాల్లో మత్స్యకారులు చెరువులు, కుంటల్లో సహకార సంఘాలుగా ఏర్పడి చేపల పెంపకం చేపడుతున్నారని వాటిని మార్కెట్ చేసుకునే సౌకర్యం లేకపోవడంతో మధ్య దళారులతో నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రాబోయ్యే రోజుల్లో మార్కెంటింగ్ వ్యవస్థను రూ పొందించి మత్స్యకారులే నేరుగా మార్కెట్ చేసుకొని లాభాలు అర్జించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించిన చేప పిల్లలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట జిల్లా ఫిషరీస్ శాఖ ఏడీ రజిని, మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆంజనేయులు, ఏవో నీతి రెడ్డి, పాలెం మత్స్యకార సహకార సంఘం సభ్యులు కొంకలి నిరంజన్, సొప్పరి బాలస్వామి, కొంకలి యాదగిరి, సొప్పరి కాశన్న, జంగం నారాయణ, సొప్పరి సత్యం, జంగం శ్రీను, కొంకలి లోకేష్, రామకృష్ణ శేఖర్, మత్స్యకార శాఖ అధికారులు నరసిం హులు, సైదులు, పత్రు నాయక్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం..

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి..





నవతెలంగాణ వెల్దండ

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంక్షేమ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థులకు రూ . 1 కోటి నిధులతో అదనపు గదుల నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూసమాచార శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి , కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత , స్థానిక నాయకులు పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలో అదనపు గదుల నిర్మాణం శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం గగ్రామ సమీపంలోని సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఈత వనంలో ఈత చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ , వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ ఎన్న%శీ% భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజి ఎంపిపి జయ ప్రకాష్, పర్వత రెడ్డి , శేఖర్, శ్రీనివాస్ యాదవ్, ఎర్ర శీను,పుల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలోని పిలార్ పల్లి, సుభాష్ నగర్, మినీ స్టేడియం తదితర చోట్ల ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సిలార్ పల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి, సుభాష్ నగర్ కాలనీలో 85 లక్షలతో చేపట్టిన సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని మినీ స్టేడియం ఆవరణలో కోటి 30 లక్షలతో చేపటనున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం కస్తూర్బా పాఠశాలను సందర్శించినయన అక్కడ మూడు కోట్ల 25 లక్షల రూపాయలతో చేపట్టే కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కళాశాలలో ఇంటర్మీడియట్ విద్య అందించడానికి అవసరమైన అదనపు గదులు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేస్తామని చెప్పారు. ప్రజలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్ సూర్యప్రకాశ్రావు, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులున్నారు.

పాలస్తినపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి : సీపీఐ(ఎం)





నవతెలంగాణ-ఉప్పునుంతల

పాలస్తినపై ఇజ్రాయిల్ దేశం చేస్తున్న యుద్ధాన్ని ఆపి శాంతి సామరస్యాన్ని నెలకొల్పాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వి. పర్వతాలు డిమాండ్ చేశారు. ఉప్పునుంతల మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలస్తినపై ఇజ్రాయిల్ దేశం చేస్తున్న యుద్ధాన్ని ఆపాలన్నారు. యుద్ధం ప్రారంభించి సంస్థ కాలం పూర్తి కావస్తుందన్నారు. ఇప్పటికీ 50వేల మంది మరణించారని,10వేల మంది క్షేతగాత్రులు గాయాలపాలై ఆసుపత్రిలో వైద్యం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితిగా మారిందన్నారు. ఐక్యరాజ్యసమితి చెప్తున్న పెడచెవిన పెడుతూ యుద్ధం చేస్తూ ఆ దేశ ప్రజలపై దాడులు చేసి చంపడం దుర్మార్గమన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యా నాయక్, చింతా ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, మండల కార్యదర్శి నాగరాజు, మండల నాయకులు హుస్సేన్,రాములు, బాలయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

కందనూలు :పాలస్తినపై ఇజ్రాయిల్ దేశం చేస్తున్న యుద్ధాన్ని ఆపి శాంతి సామరస్యాన్ని నెలకొల్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దేశం యొక్క దురాక్రమణను ఆపి పాలస్తీనకు బాసటగా యావత్ ప్రపంచం నిలవాలని కోరుతూ ఇజ్రాయిల్ దేశ దురాక్రమణ పై సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టారు. కార్యక్ర మంలో మండల కార్యదర్శి అశోక్, నాయకులు రామయ్య, సుభాష్, మధు, సురేష్ సత్య నారాయణ, శివరాం, కురుమయ్య మనోహరాచారి, పాల్గొన్నారు

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మ మహేష్



నవ తెలంగాణ కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు ఐడెంటి కార్డులు ఇవ్వాలని ప్రధాన డిమాండుతో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం డిపిఓకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మ మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేక పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వకపోవడంలో విఫలమైందని ఆయన అన్నారు పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. కనీసవేతనం 26వేలు ఇవ్వాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ వెంకటిరెడ్డి తిరుపతయ్య వెంకటస్వామి బాలస్వామి వెంకటయ్య మాసయ్య తిరుపతయ్య నవీన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించండి

నవ తెలంగాణ కందనూలు



నాగర్ కర్నూలు జిల్లాలో పత్తి కొను గోలు కేంద్రాలు సి సి ఐ ద్వారా వెంటనే ప్రారం భించాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ మండలంలోని మంతటి గ్రామంలో పత్తిని తెంపుతున్న పొలాల దగ్గరికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 15 రోజుల నుంచి పత్తి తెంపడం రైతుల ప్రారం భించాలని నేటికి కూడా ప్రభుత్వము సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ప్రైవేటు వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని ఆయన దుయపడ్డారు జిల్లాలో భారీ వర్షాల ఈదురు గాలులు వలన పత్తి దిగుబడి సగానికి పైగా తగ్గిపోయిందని పత్తి క్వింటాలకు 15 వేల రూపాయలు మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కూడా జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలో ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతాంగానికి దుక్కి దున్నేటప్పటి నుంచి వ్యవసాయ కూలీలు ఎరువులు, పురుగు మందులు విత్తనాల ధరలు రెట్టింపు పై బ్యాంకు రుణాలు ఇవ్వక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల నుండి అధిక వడ్డీలకు తెచ్చుకొని రైతాంగం అప్పుల పాలవుతున్నారని జిల్లాలో పూర్తిగా దళారీ వ్యవస్థ లేకుండా చేసి అన్ని రకాల పంటలను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన కోరారు. పత్తి కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ఎక్కడ ప్రవేట్ పత్తి మిల్లుల దగ్గర ప్రారంభించొద్దని ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతాంగానికి మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాలరాజు నాయకులు నారాయణ మహిళా రైతులు ఫాతిమా, సైదమ్మ, అలివేలమ్మ కూలీలు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కందనూలు సత్తా చాటాలి

నవ తెలంగాణ కందనూలు

ఈ నెల 07 మరియు 08 తేదీలల్లో హన్మకొండలోని జె.ఎన్ స్టేడియంలో జరగబోయే 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌సిప్ కోసం గత నెల 29వ తేదీన కల్వకుర్తి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల ద్వారా 30మంది అథ్లెట్లను 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులకు కల్వకుర్తి నియోజకవర్గ లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొనుగోటి రవీందర్ రావు స్పోర్ట్స్ కిట్(ఒక బనియన్ మరియు షార్ట్)ను స్పాన్సర్ చేశారు కార్యక్రమంలో భాగంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు గారు ఎంపికైన 30 మంది క్రీడాకారులకు వారి చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు.అనంతరం వారు క్రీడాకారులనుద్దేశించి మాట్లా డుతూ 10వ తెలం గాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ పోటీల్లో క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి కందనూలు జిల్లాకు పతకాలు తేవాలని ఆకాంక్షించారు. కందనూలు జిల్లా నుంచి 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కి ఎంపికై, పాల్గొనబోయే క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు , సభ్యులు శివ కుమార్ ,శ్రీకాంత్, శేఖర్, హైమావతి,విషు? లతో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు తదితరులు తెలిపారు.

మున్సిపాలిటీ అవినీతి ఆరోపణల కేసును ఏసీబీకి అప్పగించాలి: బీఎస్పీ

నవతెలంగాణ నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ కార్యాలయంపై వచ్చిన కోటి రూ.ల అవినీతి ఆరోపణల కేసును ఏసీబీకి అప్పగించాలని, బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉన్నతాధికార యంత్రాంగమంతా పనిచేసే జిల్లా కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితులు ఉంటే, ఇతర అసెంబ్లీ, మండల కేంద్రాలలో పరిపాలన విధానం ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తుందన్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో ఇలాంటి ఆరోపణలు రావడం సిగ్గుచేటన్నారు. వివిధ రకాల అనుమతుల కోసమని ఆఫీసుల చుట్టూ తిరుగే సామాన్య ప్రజలను ఎన్నో తప్పులు వెతికే అధికారులు, కోటి రూపాయల అవినీతికి పాల్పడడం ఏంటని ప్రశ్నించారు. ఏ సంవత్సరం నుండి ఇలా నిధులు పక్క దారి పడుతున్నాయో తెలియాలంటే సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు.

ఈ అవినీతిలో హస్తం ఉన్న ఏ అధికారిని ఉపేక్షించవద్దన్నారు. ఖర్చు చేసిన నిధులపై ప్రతి ఏడాది ఆడిట్ జరుగుతుందని, ఆడిట్ అధికారులు ఈ విషయాన్ని ఎందుకు గుర్తించలేదని అనుమానం వ్యక్తం చేశారు. మునిసిపాలిటీ అవినీతి ఆరోపణల విషయం ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తున్నాయని అందుకే ఈ కేసును ఏసీబీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. నిజాలను దాచి, అవినీతికి పాల్పడ్డ అధికారులను రక్షించాలని చూస్తే బీఎస్పీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చింతకుంట కళ్యాణ్, కార్యదర్శి రామచందర్, అసెంబ్లీ కమిటీ నాయకులు మడుపు నాగేష్, కూర నాగరాజు,శేరి నాగరాజు, బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ జిల్లా అధ్యక్షులు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

ధనిక రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టిన టిఆర్ఎస్

మంత్రి కొండ సురేఖ



నవతెలంగాణ- అచ్చంపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని కెసిఆర్ ను నమ్మి ప్రజలు రెండుసార్లు అధికారంలోకి చేస్తే తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కూపంలోకి నెట్టారని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉమామహేశ్వరం దేవస్థానం పాలకవర్గం కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కెసిఆర్ నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే దరఖాస్తులపైన సంతకాలు చేయవలసి ఉంటుంది. కెసిఆర్ తన నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవడం వల్ల ఓటు వేసి గెలిపించిన ప్రజలకు సంక్షేమ పథకాలు అందక అవస్థలు పడుతున్నారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ లను పగడబ్బదిగా అమలు చేస్తుంటే.. జీవించుకోలేని ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, వంట గ్యాస్ పై సబ్సిడీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచిత కరెంటు సరఫరా, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించడం ఇలా పేదల సంక్షేమ కోసం అనేక పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పురాతన ప్రసిద్ధిగాంచిన దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు మంత్రిగా మొట్టమొదటిసారి అచ్చంపేట నియోజకవర్గానికి కొండ సురేఖ రావడంతో మంత్రికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష? ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక భక్త మార్కండేయ దేవాలయంలో అమ్మవారి పూజలో పాల్గొని బతుకమ్మ పాటను పాడారు.స్మృతి వనంలో ఏర్పాటుచేసిన జమ్మిచెట్టు ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మంత్రికి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. దైవ కార్యక్రమంలో పాల్గొనడం అందరికీ అవకాశం రాదని కొందరికి మాత్రమే వస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాలకమండలి చైర్మన్, సభ్యులు దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దేవాలయం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో 500 గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు..

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లవద్ద సీసీ రోడ్లు నిర్మించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ -కల్వకుర్తి

పట్టణ సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సిసి రోడ్లు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంఘం అధ్యక్షులు,సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. ప్రధాన రహదారి నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

చెంచుల ఆర్థిక స్థితిపై స్కిల్ ఎంటర్ప్రైజ్ ఆరా

నవతెలంగాణ కొల్లాపూర్

కొల్లాపూర్ మండల పరిధిలోని ఏల్లూరు గ్రామ శివారులోని చెంచు కాలనీలో చెంచుల ఆర్థిక స్థితిగతులపై ప్రభాకర్ ఇన్వెంటర్ స్కిల్ ఎంటర్ప్రైజెస్ వారు సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్ ప్రైజ్ స్టేట్ కోఆర్డినేటర్ సిరాజ్, శ్రామిక చైతన్య, కేంద్రం జనరల్ సెక్రెటరీ చిన్నస్వామి, శ్యామల, పూజలు, శివ, మల్లేష్ ,కురుమయ్య ,ఇతరులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడి శవం లభ్యం

నవతెలంగాణ బిజినేపల్లి

బిజినేపల్లి : మండలంలోని సల్కేర్పేట గ్రామ సమీపంలోని కేఎల్ ఐ కాలువలోకి ఆదివారం చేపల వేటకు వెళ్ళి గల్లంతైన యువకుడు మేఘ స్వామి (22) అనే యువకుడి శవం సోమవారం లభించినట్లు ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపారు. నీటిలో గల్లంతైన యువకుడి ఆచూకీ కోసం ఆదివారం రాత్రి వరకు వెతికిన లభించకపోవడంతో సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ అగ్ని మాపక సిబ్బంది గాలించి బయటకు తీశారు. శవానికి జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసి తల్లిదండ్రులు గోవిందమ్మ, శ్రీశైలంలకు అప్పగించి, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాలోత్సవ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



కొల్లాపూర్ రూరల్ :కొల్లాపూర్ బాలోత్సవ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బాలోత్సవ కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమయ్య గారు మాట్లాడుతూ వచ్చే నెలలో కొల్లాపూర్ పట్టణంలో కొల్లాపూర్ బాలోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా డివిజన్ లోని అన్ని పాఠశాలలోని విద్యార్థులతో అకాడమిక్ కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం, ప్రశ్నించే తత్వాన్ని పెంచడం, మూఢ నమ్మకాలను పారద్రోలడం, విద్యార్థులను చైతన్య పరచడం, నేటి సమాజానికి ఉపయోగపడే విద్యా తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, కొల్లాపూర్ లో జాతర లాగా జరుగుతుందని వారు చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో బాలోత్సవ కమిటి జిల్లా కన్వీనర్ ఆర్, లక్ష్మణ్, జన విజ్ఞాన వేదిక డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్, డివిజన్ కన్వీనర్ సలీం, డివిజన్ కో కన్వీనర్ గోపాల్, డివిజన్ కమిటి సభ్యులు వెంకట్, యాదగిరి, సురేందర్ పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- మండల నాయకులు తిరుమని బాలరాజ్

నవతెలంగాణ - ఊరుకొండ

క్రీడల వల్ల శారీరక దారుఢ్యం, మాన సిక ఉల్లాసం పెంపొందుతాయని మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, తిరుమనీ బాలరాజు గౌడ్, రాజేష్ చారి, నర్సిరెడ్డి, మోటాపురం ఆంజనేయులు అన్నారు. ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట ఉన్నత పాఠశాలలో దసరా పండుగ సందర్భంగా తాలూకా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
మంగళవారం | అక్టోబర్ 08, 2024 | www.navatelangana.com

పోలీస్ ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను యోగేష్ గౌతమ్ స్వీకరించారు. బాధితుల నుంచి 7 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు సూచించారు. 2 ఫిర్యాదులు ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి , ఒక ఫిర్యాదు సైబర్ క్రైమ్‌కు సంబంధించినది, ఒక ఫిర్యాదు డబ్బులు తీసుకొని మోసం చేశాడని, 3 ఫిర్యాదులు భూములకు సంబంధించి రావడం జరిగిందని తెలిపారు. భూ తగాదాలకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఎలాంటి ఆవేశాలకు లోనుకారదని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా,భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 24 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టరుకు తెలుపుతూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీఓ మధు మోహన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఆపాలి : వామపక్షాలు

నవ తెలంగాణ - నారాయణపట

పాలస్తీన ప్రజలపై, ఆ దేశం పై ఇజ్రాయిల్ చేస్తున్న సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని వెంటనే ఆపాలని సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నేతలు జీ.వెంకట్రామరెడ్డి, కొండన్న, ప్రశాంత్‌లు డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ వామపక్షాల దేశవ్యాప్త నిరసనల పిలుపు మేరకు.. నారాయణ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామా రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రశాంత్‌లు మాట్లాడుతూ గత సంవత్సరం 2023 - 9 - 07 న సామ్రాజ్యవాద అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ పాలస్తీన పై దురాక్రమణ దాడి మొదలు పెట్టి సంవత్సరం అయిందని, ఈ సంవత్సర కాలంగా అమాయక పసి పిల్లలు, వృద్ధులు, మహిళలు పాలస్తీన సాదారణ పౌరులు మొత్తం 86 వేల మందికి పైగా మరణించారని అన్నారు. ఈ ఆధునిక కాలంలో దురాక్రమణ పేరుతో ప్రజలను చంపడం సరైంది కాదని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని ప్రపంచ ప్రజలే కోరుకుంటున్న ఈ కాలంలో ఐక్యరాజ్య సమితి నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి అమెరికా దాని మిత్ర దేశాలు అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందని దేశాల సంపదలు కూలగొట్టడానికై, తమ ఆధిపత్యం కొరకు దురాక్రమణ దాడులు చేయడం సహించరానిదని అన్నారు. ప్రపంచ ప్రజలంతా పాలస్తీన ప్రజలకు సంఘీభావం తెలుపుతుంటే, సామ్రాజ్యవాద అహంకారం తలకెక్కిన అమెరికా.. ఇజ్రాయిల్‌ను ఎగదోస్తూ ఆయు ధాలను సరఫరా చేస్తూ, పిచ్చుక పై బ్రహ్మాస్త్రాన్ని ప్రయో గించడం, నిర్దాక్షిణ్యంగా నిరాయుధులని హతమార్చడం దారుణం అన్నారు. వెంటనే పాలస్తీన ప్రజలపై ఇజ్రాయిల్ దాడిని నిలిపివేసి ప్రపంచ శాంతిలో భాగస్వాములు కావా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసీపీఐ- సీపీఐ (ఎం)- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, - ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు నర్సింహులు, బలరాం, సీ వెంకటేష్ రజక, చెన్నప్ప, నర్సింలు, వ్యకాస గోపాల్, రైతుసంఘం అంజిలయ్య గౌడ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారులను ఆర్థికంగా ..
అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే





నవ తెలంగాణ - నారాయణపేట

మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ శివారులో గల కొండారెడ్డిపల్లి చెరువులో 82,500 చేప పిల్లలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలను చెరువులలో వదలడం వల్ల మత్స్యకారులకు, ముదిరాజు లకు ఆర్థికంగా ఎదగడానికి వీలుంటుందని అన్నారు. చెరువులలో సమృద్ధిగా నీరు ఉన్నందున చేప పిల్లలు పెంచడానికి ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మత్స్య కారులకు ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య, మత్స్య సహకార సంఘ అధ్యక్షులు ఏ.కాంత కుమార్, ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, డైరెక్టర్లు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

నవ తెలంగాణ - క్రిష్టా

మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల ను మంగళవారం పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ దయాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మధ్యాహ్నం 3 గంటల నుంచి మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మొత్తం 130 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల లబ్దిదారులు హాజరై తమ చెక్కులను తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేపట్టాలి : కలెక్టర్



నవ తెలంగాణ - కోస్గి

ప్రభుత్వాసుపత్రిలోనే గర్భిణులకు కాన్పు చేసేవిధంగా చూడాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆకస్మిక పర్యటన చేపట్టారు. కమ్యూనిటీ ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రోజువారి ఎన్ని కాన్పులు, ఓపీ ఎన్ని వస్తున్నాయని, డాక్టర్లు ఎంత మంది ఉన్నారని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోజు 200 నుంచి 250 మధ్యలో ఓపీ చేస్తున్నామని డాక్టర్ లు ప్రస్తుతం ఎనిమిది మంది ఉన్నారనీ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆసుపత్రిలో ప్రతి నెల డెలివరీలు 60 నుంచి 70 వరకు అవుతునాయన్నారు. ఆసుపత్రిలో ఉన్న మందుల వివరాలను కనుక్కున్నారు. ఇంకా కావలసిన వివరాలు తెలపాలని సూచించారు. వైద్యులు వైద్య సిబ్బంది సకాలంలో హాజరై పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఓపీనీ పెంచాలని సూచి ంచారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్లను ఆదేశించారు. ఆస్పత్రి విభాగాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లికార్జున్, కడా చైర్మన్ వెంకటరెడ్డి, గ్రంథాలయాల జిల్లా చైర్మన్ వార్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సుందరీకరణ పనులను వేగంగా చేపట్టాలి..

కోస్గి పట్టణ సుందరీకరణ పనులు వేగంగా చేపట్టాలని సీడీఎంఏ డైరెక్టర్ వీపీ గౌతం (ఐఏఎస్) అన్నారు. సోమవారం కోస్గి పర్యటన సందర్భంగా కలెక్టర్ సిక్త పట్నాయక్ తో కలిసి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రూ.416.54 కోట్ల వ్యయంతో కోస్గి పట్టణ సుందరీకరణ కై నిధులు కేటాయించడం జరిగింది. మున్సిపాలిటీలో చేపట్టవలసిన పనులపై మున్సి పాలిటీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పార్కుల ఏర్పాటు, షటిల్ కోర్టు, శివాజీ చౌరస్తా సుందరీ కరణ, చెరువుల అభివృద్ధి కై వాటి ప్రస్తుత పరిస్థితినీ సీడీఎం ఏ డైరెక్టర్ తిరిగి పరిశీలించారు. పనులను త్వరగా ప్రారంభించి పూర్తిచేయాలన్నారు. మున్సిపల్ ఆఫీస్, ఉప్పుసముద్రం చెరువు, నాగుల బావి, మినీ స్టేడియం సైట్, ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్, బ్యాడ్మింటన్ కోర్ట్, బీసీ కాలనీ పార్క్, మాసాయిపల్లి చెరువు, బండం చెరువు గ్రౌండ్, పంచతంత్ర పార్క్ లను స్వయంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో కడ చైర్మన్ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేట పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కే.మేనుశ్రీ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు కు నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కె. మేనుశ్రీ సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. అనంతరం ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

డైరీ మిల్క్ పార్లర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పులుమామిడి గ్రామంలో ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా డైరీ మిల్క్ పార్లర్ ను మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్ డీ ఓ మొగులప్ప అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, ఏపీఎం నిర్మల , సీసీలు , స్థానిక మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి , మండల సమైక్య కార్యదర్శి , కోశాధికారులు , మహిళా సంఘం సభ్యులు, వీవోలు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన మహిళల ..కూచిపూడి, భరతనాట్యం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవీ మాత అన్నపూర్ణ దేవిగా అర్చకులు గురాచారి వారు అలంకరించారు. అనంతరం కలిశ పూజ, నవ దుర్గ పూజ, అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బతుకమ్మ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆర్యవైశ్య మహిళలు అమ్మవారు, భక్తి పాటలతో భరతనాట్యం చేశారు. మహిళల భరత నాట్యం, చిన్నారుల నృత్యాలు అందరిని అలరించాయి. అనంతరం భరతనాట్యం చేసిన మహిళలు తమ గురువులు క్లాసికల్ డాన్స్ మాస్టర్ హారతి మేడం కు, భరతనాట్య మాస్టర్ కీర్తిని సన్మానించారు, అనంతరం అమ్మవారి పల్లకీ సేవ, వచ్చిన భక్తులకు అన్న ప్రసా ద వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం, చిన్నారులు, పెద్దలు,మక్తల్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా బాధితులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర



నవతెలంగాణ - కోస్గి

రాష్ట్ర ప్రభుత్వ నిర?యాన్ని వ్యతిరేకిస్తూ ఫార్మా బాధిత రైతులకు మద్దతుగా పాదయాత్రను చేపట్టనున్నామని కొడంగల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుద్యాల్ మండలంలోని లగచర్ల, హకీంపేట్ ,పోలేపల్లి పులిచెర్లకుంట తండా, ఈర్లపల్లి తండా, రోటిబండ తండా గ్రామాలలో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలనుకున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని,రైతులకు సంపూర? రుణమాఫీ జరిపి బ్యాంకులో లోన్లు మంజూరు చేయాలన్నారు. ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలను అమలు పరుచుటకై ఈనెల 9న దుద్యాల మండలంలోని పోలేపల్లి రేణుక ఎల్లమ్మ మాత దేవా లయం నుంచి కొడంగల్ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర చేయ నున్నారు, రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి యాత్ర ప్రారంభమై హకీంపేట్,ఆర్.బి తండా,లగచర్ల ,దుద్యాల్ ,హస్నాబాద్,పర్సాపూర్ మీదుగా కొడంగల్ వెంకటేశ్వర స్వామి సన్నిధానం వరకు ఈ యాత్ర కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొంటారు. ఫార్మా బాధిత రైతులు, గ్రామాల ప్రజలు పాల్గొంటారు. పార్టీ నాయకులు , కార్యకర్తలు , రైతు సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ శాసం రామకృష్ణ , సలీం, వెంకట్ నర్సింలు, జనార్ధన్ రెడ్డి, కోనేరు సాయప్ప, పోశప్ప, మోహన్ గౌడ్, కటిక నరసింహులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో పర్యటించిన..
డిప్యూటీ డీఎంహెచ్ఓ



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ లోని బీసీ ఎస్సీ వార్డులలో జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శైలజ సందర్శించి ఏప్రిల్‌లో జరిగిన మాతృ మరణానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, గోవిందరాజు, పర్యవేక్షకులు నరసింహులు, ఆరోగ్య కార్యకర్త కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ..
నారాయణపేట పీఆర్టీయూ నాయకులు



నవ తెలంగాణ - నారాయణపేట

హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నారాయణపేట జిల్లా కేంద్రం నుంచి పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ జీవో 317 ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, పాత జిల్లాలకు సంబంధిత ఉపాధ్యాయులను వారి జిల్లాలకు బదిలీ చేయాలని అన్నారు. సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అన్ని ప్రైమరీ పాఠశాలల్లో హెడ్మాస్టర్లని నియమించాలని కోరారు.

సొంత నిధులతో రోడ్డు మరమ్మతుల పనులు



నవ తెలంగాణ - క్రిష్టా

క్రిష్టా మండలంలోని మురహరదొడ్డి గ్రామ పంచాయతీ థైరోడ్ నుంచి మురహరదొడ్డికి వెళ్లే రహదారి రాళ్లు తేలిపోయి గోతులమయంగా ఉండటంతో రోగులను ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటే అనేక కష్టాలు పడేవారని ఈ రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా మారడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పరిస్థితిని గమనించిన మురహర దొడ్డి గ్రామానికి చెందిన దుకాణం బాబు తన సొంత నిధులతో థైరోడ్ నుంచి మురహరదొడ్డి వరకు ఏర్పడిన పెద్ద గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారు. రోడ్డు మరమ్మత్తుల కోసం ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బీ అధికారుల చుట్టూ తిరిగి ఎన్ని సార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేకపోవడంతో తామే సొంతంగా రోడ్డును బాగు చేసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్డు అభివృద్ధికి కృషి చేయాలని, రోడ్డు అధ్వాన స్థితికి చేరిన రోడ్డు సమస్యలపై వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టాలని కోరారు.

కాన్పు కోసం వస్తే ..
కడుపులోనే చిన్నారి మృతి

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఎల్కూరు గ్రామానికి చెందిన నాగరాణికి పురటినొప్పులు రాగా కాన్పు కోసం గద్వాలలోని కే పీ ఎన్ ప్రైవేటు హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. కాన్పు చేసే సమయంలో కడుపులో ఉన్న చిన్నారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి విచారణ చేపట్టారు.



శాంతి భద్రతలకు సంబంధించిన..

ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- ఎస్పీ టీ. శ్రీనివాస రావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలపై పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ టీ. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 07 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసు కున్నారు.ఆయా ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలని, విచారణ జరిపి, తగు చర్యలు తీసుకొని, నివేదికను అందజేయాలనిఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భార్య భర్తల గొడవ కు సంబంధించి ఒకటి, భూ వివాదాలు, గొడవలకు సంబంధించి రెండు, పొలం రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బులు ఇవ్వడం లేదని ఒకటి, చీటింగ్ కు సంబంధించి ఒకటి, ఇతర అంశాలకు సంబంధించి రెండు ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు.

రూ.2.5లక్షల ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కేటీదొడ్డి మండలం మల్లాపురం గ్రామానికి చెందిన అరుణమ్మకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2.5లక్షల ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేటీదొడ్డి మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,మాజీఎంపీటీసీతిమ్మప్ప, గోపీ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని దాసరి పల్లి, మల్లెందొడ్డికీ సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. రవి ప్రకాష్ రెడ్డి తండ్రి మహేశ్వర్ రెడ్డికు (చికిత్స) నిమిత్తం రూ.29000 ల చెక్కును. ప్రవల్లిక భర్త బుద్దయ్య కు (చికిత్స) నిమిత్తం రూ.5000ల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచులు వెంకటేశ్వర్ రెడ్డి, భారత్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంగళ,బుధ,శుక్రవారాల్లో సదరం క్యాంప్‌లు

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నర్సింగరావు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం, బుధ వారం , శుక్రవారం సదరం క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంప్ అక్టోబర్ నెల మొత్తం నిర్వహిస్తున్నందున, అర్హత గల వికలాంగులు సర్టిఫికెట్స్ కొత్తవి తీసుకోవడానికి ముందే మీసేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్నవారు నిర్ణయించిన తేదీల ప్రకారం ప్రభుత్వ హాస్పిటల్‌లో హాజరు కావాలని, హాజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్ అందించనున్నట్లు తెలిపారు. సదరం క్యాంప్ లు ఈ నెల 15,22,29 తేదీన శారీరక వికలత్వం, కంటి వికలత్వం గల వారికి 09,16,23,30 తేదీలలో శారీరక వికలత్వం వారికి, 10,17,24 తేదీలలో శారీరక, మానసిక వికలత్వం చెవిటి, మూగల కి 11,18,25 తేదీలలో చెవిటి, మూగ వికలత్వం గల వారికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీసేవ సర్వర్ సాంకేతిక లోపాల వల్ల అక్టోబర్ నెలకు సంబంధించి సదరం సర్టిఫికెట్ రెన్యు వల్‌కు క్యాంపులు నిర్వహించడం జరగదని తెలిపారు.

ఎంబీఎస్ సీట్ సాధించిన ఆర్.ప్రవళిక

నవతెలంగాణ - మల్దకల్



కాళోజీ యూనివర్సిటీ సిద్దిపేట ఆర్ వీఎంసీ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ కోటాలో భాగంగా మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఆర్.ప్రవళిక ఎంబీబీఎస్ సీట్ సాధించింది.ఈ సందర్భంగా ఎంబీబీఎస్ విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుంటూ, చదువు పరంగా బోధించిన గురువులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ కోటాలో ఎంబీబీఎస్ సీట్ రావడం ఆనందంగా ఉందని అన్నారు. నేను ఒక డాక్టర్ గా పేదప్రజలకు వైద్య సేవలు అందించేందుకు శుభపరిణామం, మంచి అవకాశం అని అన్నారు. విద్యార్థినికి ఎంబీబీఎస్ సీట్ రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రైతు భరోసా ఇవ్వకుండా మోసం ..

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్



నవతెలంగాణ - గట్టు

వానాకాలం ముగుస్తున్నప్పటికీ రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరాకు రూ.15000 చెల్లిస్తామని ఇప్పటి వరకు చెల్లించకుండా మోసం చేసిందని అన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అన్నారు ఇదేనా ప్రజా పాలన అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రెండురోజుల్లో రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫల మైందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, ప్రవీణ్, మోహన్ పాల్గొన్నారు.

డీలర్ పార్థీవ దేహానికి నివాళి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఎల్లందొడ్డి గ్రామానికి చెందిన డీలర్ హనుమంతు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మార్చురీలో ఉంచిన ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు అజయ్, గోవిందు , ప్రవీణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 35 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వీ.లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి కోసం ..

నిరంతర పోరాటాలు : సీపీఐ(ఎం), సీపీఐ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రపంచ శాంతి కోసం వామపక్ష పార్టీలుగా నిరంతరం పోరాటాలు చేస్తామని సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు ఏ.వెంకటస్వామి , బీ.ఆంజనేయులు అన్నారు. వామపక్ష పార్టీల అఖిల భారత కమిటీల పిలుపు మేరకు .. సోమవారం స్థానిక పాత బస్టాండ్‌లోని వైఎస్సార్ చౌరస్తాలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజా పై ఇజ్రాయిల్ దాడి చేసి నేటికి సంవత్సరం పూర్తి కావోస్తున్నప్పటికీ సంప్రదింపుల ద్వారా శాంతి కోసం అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాలను అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు వమ్ము చేస్తున్నాయని విమర్శించారు. ఇజ్రాయిల్ యుద్ధ కాంక్షతో నిరంతరం ఇరాన్, పాలస్తీనా ,ఏమేన్ లేబనాన్ వంటి దేశాలపై నిరంతర దాడులకు పాల్పడుతూ అంతర్జాతీయ ఉద్రి క్తతలకు కారణమవుతుందని విమర్శించారు. అమెరికా , ఫ్రాన్స్ , జపాన్ , జర్మనీ వంటి దేశాలు తెరవెనక ఉండి ప్రచ న్న ప్రత్యక్ష యుద్ధానికి కారణమవుతూ ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక , రాజకీయ సంక్షోభాలకు కారణమవుతున్నాయని అన్నారు. ప్రపంచంలో చమురు సహజ వనరులు ఉన్న దేశాలను తన అధీనంలోకి తెచ్చుకోవడం కోసం సామ్రా జవాద దేశాలు తృతీయ ప్రత్యామ్నాయ దేశాలు పేద దేశాలపై నిరంతర దాడులకు పాల్పడుతున్నాయన్నారు. ఇప్పటికే పాలస్తీనాలో ఇజ్రాయిల్ యుద్ధ కాంక్ష వల్ల దాదాపు 8 శాతం జనాభా మరణించిందని , లక్షలాది మంది పౌ రులు ఆశ్రయం కోల్పోయారని , కొందరు వికలా ంగులుగా మారారని, పర్యావరణం పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాల ద్వారా ఆర్థిక సంక్షో భాలను సృష్టించి అమెరికా ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ప్రపంచ యుద్ధాల వల్ల భారతదేశంపై కూడా ప్రత్యక్ష పరోక్ష ప్రభావాలు పడుతున్నాయని దీని ప్రజలు గమనిం చాలన్నారు. ప్రస్తుతం దేశంలో పెరుగుతున్న పెట్రోల్ , డీజిల్ నిత్యావసరల వస్తువుల ధరలకు ఈ యుద్ధాలే కారణ మని, ప్రపంచ యుద్ధాల వల్ల ఆయా దేశాలలో పనిచేస్తున్న భారతీయులు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కోల్పోయి తిరిగి భారతదేశానికి వస్తే ఇక్కడ కూడా సంక్షోభాలు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. వామపక్ష పార్టీలుగా అంతర్జాతీయ ద ృక్పథంతో ప్రపంచ శాంతి కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న వామపక్ష పార్టీల ఉద్యమాలకు ప్రజలు, కార్మికులు , మేధావులు మద్దతునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు పరంజ్యోతి , వీవీ నరసింహ, ఉప్పేర్ నరసింహ , ఆశన్న, మస్తాన్ , వెంకట్రాములు, రామకృష్ణ, నరేష్ , ఆంజనేయులు , సత్యరాం , సామేల్ , విష్ణు, నరేష్ , రమేష్ , సవరన్న తదితరులు పాల్గొన్నారు.



ఐటీ మంత్రి నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నిరుద్యోగుల పేరు చెప్పుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడం సిగ్గుచేటనీ, ఐ టీ మంత్రి శ్రీధర్ బాబు వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం అయిజ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అలంపూర్ నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసాం అని అనడం హాస్యాస్పదం అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ భర్తీ చేసిన 60 వేల ఉద్యోగులను తమ ప్రభుత్వమే భర్తీ చేసిందని అనడం సిగ్గుచేటు అన్నారు .కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు నోటిఫికేషన్ ఇచ్చి ఎగ్జామ్ రాసి ఎన్నికల వేళలో రిజల్ట్‌ను వెయిటింగ్‌లో పెట్టడం వల్ల ఆ రిజల్ట్ ఆగిపోయిందనీ, ప్రభుత్వ మారింది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రిజల్ట్ ఇచ్చి నియామక పత్రాలు ఇచ్చిరని, దాన్ని మేమే భర్తీ చేశామనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇంతవరకు విద్యా శాఖ మంత్రిని నియమించలేదని, విద్యా శాఖకు మంత్రి లేకుంటే విద్యా వ్యవస్థ పై ఎట్ల రివ్యూ చేస్తారని అన్నారు. గత ప్రభుత్వంలో పదేళ్ల కాలంలో 1,32,899 ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత గత ప్రభుత్వం కేసీఆర్‌ది అన్నారు. ప్రభుత్వంలోకి వచ్చి పది నెలలు అయితే కూడా ఇంతవరకు ఉద్యోగాలను భర్తీ చేయలేదని విమర్శించారు. రాష్ట్రానికి ఐ ఐ ఎం, ఐ ఐ టీ, ఐ ఐ ఎస్ ఈ ఆర్, ఐ ఐ ఐ టీ, ఎన్ ఐ డీ, మెడికల్ కాలేజీలు, నవోదయ విద్యాలయలను తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఐటీ రంగంలో పెట్టుబడి తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు .కేటీఆర్ ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి లక్షలలో పెట్టుబడులు, ఉద్యోగాలను నిరు ద్యోగులు కల్పించిన ఘనత గత ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ది అన్నారు. అబద్ధపు మాటలతో పాలన సాగించలేరనీ ఇకనైనా నిరుద్యోగులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఆలయ ధర్మకర్త రమేష్ బాబు, కేసన్న, రాజు, ప్రకాష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ స్థలాన్ని కాపాడాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ గ్రామ పంచాయతీ కి సంబంధించిన రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)ని కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్దకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 98టీలోని రెండు ఎకరాల స్థలం ఉందని,ఇది గత కొన్ని సంవ్సరాలుగా కోర్టులో కేసు నడుస్తుందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కొందరు పంచాయతీ నిధులు కాకుండా సొంత డబ్బులు వెచ్చించి పంచాయతీ స్థలంలో గ్రామం కోసం అంటు షాపులు కట్టి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ ద ృష్టికి వచ్చిందని అడిషనల్ కలెక్టర్‌కు వివరించారు. గతంలో తమ స్థలం అంటు కొందరు ప్రయత్నం చేసి కోర్టు లకు వెళితే ఇప్పుడు ఏకంగా కబ్జాలకు కొందరు నాయకులు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు (రెవెన్యూ, స్థానిక సంస్థలు) దీనిపై సమగ్ర కార్యాచరణ చేసి ఆ స్థలాన్ని రక్షించడంతో పాటు ఒకవేళ ఎవరైనా కబ్జాలకు ప్రయత్నించినట్లు తేలితే వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దళిత మహిళ ముత్తవ్వ సజీవ దహనానికి..

ప్రభుత్వమే బాధ్యత వహించాలి : టీవీవీయూ



నవతెలంగాణ - గట్టు

మంత్రాలు, చెతబడి చెస్తుందనే నెపంతో దళిత మహిళ ద్యాగల ముత్తవ్వ సజీవం దహనానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తి దారుల యూనియన్ జిల్లా కార్యదర్శి జీ. నర్సింహులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మాచర్ల గ్రామంలో దళితవాడలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియల్ గ్రామంలో చెతబడి నెపంతో సజీవదహనానికి బలైన ముత్తవ్వ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. మంత్రాలు, చెతబడులైన మూఢనమ్మకాలను పాటించవద్దని దళితులకు , వ్యవసాయ అనుబంధ రంగాలలో పని చేస్తున్న కూలీలకు అవగహన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తో దూసుకెళ్ళుతున్న సమాజంలో అదే స్థాయిలో దేవుడు, దయ్యం, మంత్రాలు మూఢనమ్మకాలను పాలకులు ప్రభుత్వాలు పెంచిపోషిస్తుండటం వల్లనె మూఢనమ్మకాలకు దళిత, బహుజనులు బలవుతున్నారన్నారు. మూఢ నమ్మకాలు పాటించవద్దని ప్రజలకు అవగహన కల్పించడంలో పాలకులు, ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. మూఢనమ్మకాల పై ప్రజలలో సాంస్కృతిక కళాకారులతో చైతన్యం చేయాలన్నారు. మూఢనమ్మాకాలు పాటించవద్దని చాటిన భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ బాటలో నడువలన్నారు. 15 సంవత్సరాల క్రితం కాట్రియాల్‌లో మంత్రాల నెపంతో దాడి జరిగిందన్నారు. పాత కక్షలు, భూవివాదాలను పరిష్కరించుకొలేక మూఢనమ్మకాల పేరుతో అటవిక, అమానుష, అమానవీయ సంఘటనలకు , దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రాలు తంత్రాలు, చేతబడులు బూటకమన్నారు. మంత్రాలు,చెతబడుల పేరుతో హత్యలకు పాల్పడుతున్న నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చెశారు.తమ పై కేసులు పెడుతారా జైలు నుండి వచ్చిన తర్వాత చంపెస్తామని నిందితులు బహిరంగంగా నే బాధితులను బెదిరించినందున బెయిల్ ఇవ్వవద్దని కోరారు.. మహరాష్ట్ర,కరా?టక రాష్ట్రాల తరహాలో తెలంగాణ ప్రభుత్వం మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలని కోరారు.బాధితులకు రక్షణ కల్పించి నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టి వి వి యు మాచర్ల గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు

కలెక్టర్ కార్యాలయ ముట్టడిని..

విజయవంతం చేయండి : ఎమ్మార్పీఎస్



నవతెలంగాణ - గట్టు

ఈ నెల 9న (బుధవారం) నిర్వహించనున్న కలెక్టర్ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. సోమవారం గట్టు, ధరూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మానిశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 సంవత్సరాల నుంచి ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమాన్ని, ఏసీ మాదిగ ఉపకులాల ప్రజలకు ఏబీసీడీ వర్గీకరణ ద్వారా ఉద్యోగాలలో అవకాశం కల్పించుటకై సుప్రీంకోర్టు ఎస్సీ మాదిగ ఉప కులాల ప్రజలకు అంతిమ తీర్పు మద్దతు ఇచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టు వెలువడించిన తీర్పుకు అనుగుణంగా ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఎస్సీ మాదిగ ఉపకులాల ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి, ఏకపక్షంగా నిరయాన్ని తీసుకొని డీఎస్సీ టీచర్ పోస్టుల ద్వారా ఎస్సీ మాదిగ, ఉప కులాల నిరుద్యోగ అభ్య ర్థులకు మోసం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం చేపట్టనున్న కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గట్టు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్ష కమిటీల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాలలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ ,బలిగేర ముక్కెరన్న , బలిగేర మాజీ సర్పంచ్ సామేలు,గొర్లఖాన్ దొడ్డి నరసింహులు, శేఖర్, భీమన్న, గంగిమాన్ దొడ్డి సంతోష, మాచర్ల కుమేష్, రాజు, దానియేలు , ధరూర్ మండల ఎం ఈఎఫ్ డ్యామ్ వెంకటన్న ఎమ్మార్పీఎస్ చింతరేవుల ఆంజనేయులు మాదిగ, నీలాహళ్లి చరణ్ మాదిగ, చింతరేవుల రాములు మాదిగ, ఇరికిచేడ్ రంగస్వామి మాదిగ, చింతరేవుల కురుమన్న మాదిగ , నరసింహులు మాదిగ , కోటన్న మాదిగతదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - ధరూర్

దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ధరూర్ మండలంలోని బూరెడ్డి పల్లి గ్రామంలో సవారమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి మహిళలతో కలిసి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సతీమణి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ధరూర్ మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయంలో అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ వారి ఆశిస్సులతో గద్వాల నియోజకవర్గం, గ్రామంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ముందుగా దసరా పండుగ శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి , విజయ్‌రెడ్డి, గ్రామపెద్దలు, మహిళా నాయకురాలు రాధా, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలు, బాల్యవివాహాలపై అవగాహన ఉండాలి

- ఎస్సై శ్రీనివాసులు



నవతెలంగాణ - ధరూర్

మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు , రోడ్డు ప్రమాదాలు పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కేటీ దొడ్డి ఎస్సై శ్రీనివాసులు అన్నారు. సోమవారం సాయంత్రం కేటీ దొడ్డి మండలంలోని నందిన్నే గ్రామంలో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మూఢనమ్మకాలు , రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ఉపయోగం ఆన్లైన్ మోసాలు, బాల్య వివాహాలు, విద్య ప్రాముఖ్యత, దొంగతనాల నివారణలో ప్రజల పాత్ర, అపరిచిత వ్యక్తుల ద్వారా మోసపోవడం తదితర వాటిపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రజిని, కానిస్టేబుల్ ఏం శ్రీనివాసులు, హెూంగార్డ్ శీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రేపు కాన్షీరామ్ వర్ధంతి

ఇటిక్యాల - నవతెలంగాణ

ఈ నెల 9న బుధవారం నిర్వంచనున్న కాన్షీరామ్ వర్ధంతిని జయప్రదం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సామాజిక పరివర్తనకు నాంది పలికిన మహనీయుల ఆలోచన విధానంతో బహుజన్ సమాజ్ పార్టీని ఏర్పాటు చేసిన పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 18వ వర్ధంతిని జయప్రదం చేయాలనీ, ఏప్రిల్ 14, 1984లో బహుజన సమాజ్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని, దేశంలోని బహుజనుల కోసం పార్టీని ఏర్పాటు చేసి ఉత్తరప్రదేశ్

లో నాలుగు సార్లు మాయావతిని ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షీ రామ్‌కి దక్కుతుందన్నారు. ఆయన వర్ధంతి సంద ర్భంగా బుధవారం జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న హరిత టూరిజంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి

అంతటి నాగన్న, రాష్ట్ర ఈసీ నెంబర్ గణపురం క ృష్ణ , హాజరవు తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భాంసెఫ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.